నిశ్చితార్థ వేడుకలో వీరశివ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలికకు చెందిన గోపనపల్లె రవీంద్రబాబు, అల్లూరమ్మ దంపతుల కుమార్తె కల్పన వివాహ నిశ్చితార్థ వేడుక సాయినగర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమలాపురం మాజీ ఎమ్మెల్యే గండ్లూరు వీరశివారెడ్డి నూతన వధూవరులైన కల్పన, వెంకటేష్‌లను ఆశీర్వదించారు. రవీంద్రబాబు గత 25 ఏళ్లుగా వీరశివా రెడ్డికి వ్యక్తిగత సహాయకుడిగా ఈ ప్రాంతవాసులం దరికీ సుపరిచితుడు. ఈ నేపథ్యంలోనే వీరశివ ఈ వేడుకలో పాల్గొనడం విశేషం. రవీంద్ర ఆహుతులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పెన్నా రశీద్, కోకోకోలా గౌస్, మాజీ కౌన్సిలర్లు కోగటం నారాయణరెడ్డి, లాడ్జి అంకిరెడ్డి, వ్యాపారవేత్తలు జిల్లెల్ల వెంకటసుబ్బారెడ్డి, జిల్లెల్ల లక్ష్మీ నారాయణరెడ్డి, కాంట్రాక్టర్ సర్వరాజుపేట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - సుండుపల్లి: రాయచోటి పట్టణంలో మండిపల్లి భవన్ లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నేత రాంప్రసాద్ రెడ్డిని సుండుపల్లె మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, దామోదర్ నాయుడు, ఎర్రంరెడ్డి, రామచంద్రయ్య, బాలాజీలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం నాయకులు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని రాంప్రసాద్ రెడ్డి కోరినట్లు తెలిపారు.

ఇంటింటా వైద్య పరీక్షలు

విశాలాంధ్ర -పీలేరు:- పట్టణంలో పలు ప్రాంతాల్లో వైద్య బృందం ఇండ్ల వద్దకు వెళ్లి ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. . ప్రజల అవసరార్థం ప్రభుత్వం విలేజ్ హెల్త్ క్లినిక్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది .అలాగే ఫ్యామిలీ డాక్టర్ ద్వారా వైద్య బృందం ఎం ఎల్ హెచ్ పి లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు స్థానిక వాలంటరీలను సహాయంగా తీసుకొని ప్రాంతాల వారీగా విభజన చేసుకొని బృందాలుగా ఏర్పడి ప్రజల ఇండ్ల వద్దకు వెళ్లి వైద్య సహకారం నిర్వహించడం జరుగుతుందని విధులు నిర్వహిస్తున్న ఎం ఎల్ హెచ్ పి అమృత తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన వైద్య పథకాలు పొందే మార్గం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు .ఇండ్లకు వచ్చి పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్య లను పరిశీలించి తదుపరి చికిత్స అవసరమని భావిస్తే సంబంధిత ఆసుపత్రిలకు పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఇంటి వద్ద పరీక్షలు నిర్వహించడం మంచి కార్యక్రమని తమకు ఎంతో మేలు జరుగుతోందని మండల ప్రజల అభిప్రాయం.

దేశ భవిష్యత్‌లో యువత కీలక పాత్ర

విశాలాంధ్ర-పులివెందుల: దేశ భవిష్యత్ కోసం యువత కీలకపాత్ర పోషించాలని రక్తనిధి మెడికల్ అధికారి శుభశ్రీ అన్నారు. ప్రధాని మోదీ జన్మదినం, అలాగే అక్టోబరు ఒకటో తేదీ జాతీయ రక్తదాన దినం, రెండోతేదీ గాంధీజీ జయంతిని పురస్కరించుకుని రక్తనిధి కేంద్ర, స్నేహితఅమృతహస్తం సేవా సమితి సంయుక్తంగా ఆదివారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 20 మంది యువకులు రక్త దానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి యువత సామాజిక కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉండాలన్నారు. రక్తదానంతో ప్రాణదాతలయ్యేందుకు ముందుకు రావాలని కోరారు. సేవా సమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ వచ్చేనెల 1,2వతేదీలల్లో ఏర్పాటు చేయను న్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ శిబిరంలో యువ కులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తనిల్వలు పుష్కలంగా ఉన్నప్పుడే ఆపదలను ఎదుర్కోవచ్చన్నారు. కార్యక్రమంలో డాక్టర్ తేజ, రక్తనిధి సిబ్బంది హనుమకుమార్, మహ్మద్‌రఫీ, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు మహోత్సవానికి ఆహ్వానం

విశాలాంధ్ర-సిద్దవటం : మండల కేంద్రమైన సిద్దవటం ఎగువపేటలోని చారిత్రాత్మకమైన ఆస్తాన-ఎ- ఫత్తు మియ్యా మసీద్ మిలాద్-ఉన్-నబి-సందర్భంగా సోమవారం నుంచి జరిగే ఉరుసు మహోత్సవానికి రాజంపేట ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డి, సిద్దవటం మండల వైఎస్ఆర్సీపీ ఇంచార్జి మేడా మధుసూదన్ రెడ్డిని ఆహ్వానించినట్లు ముత్తవల్లి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి కుమారుడు సయ్యద్ ఆలం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం గంధ మహోత్సవం, మంగళవారం ఉరుసు మహోత్సవం జరుగుతుందన్నారు. ఆసారే షరీఫ్ సందర్భంగా ఇంటి వద్దనుంచి మేళ తాళాలతో ఊరేగింపుగా గంధం మసీదుకు చేరుతుందన్నారు. అలాగే మంగళవారం ఉరుసు మహోత్సవాన్ని తిలకించేందుకు వారిని ఆహ్వానించినట్లు నిర్వాహకులు తెలిపారు. సిద్దవటం మండల వైఎస్ఆర్సీపీ ఇంచార్జిను ఆదివారం కడప నగరంలోని ఆయన స్వగృహంలో శాలువాతో సత్కరించి ఉరుసు మహో త్సవానికి ఆహ్వానించామన్నారు. ఈ కార్యక్రమంలో కో - ఆప్షన్ ప్రతినిధి సయ్యద్ జిలానీ, సయ్యద్ అహ్మద్, సయ్యద్ అలీ, సయ్యద్ రసూల్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో దాసరి చిదానంద గౌడ్ మృతి

విశాలాంధ్ర - రాజంపేట: బీసీల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేసిన రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి చిదానంద గౌడ్ ఆదివారం అనారోగ్యం తో మృతి చెందారు. వీరి భౌతికయాన్ని రాజంపేట శాసన సభ్యులు మేడా వెంకట మల్లికార్జున రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సందర్శించి పూలమాలవేసి నివాళి అర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్సిపి రాజంపేట పట్టణ అధ్యక్షులు కృష్ణారావు , రాజంపేట మండలం జెసిఎస్ కన్వీనర్ గంగిరెడ్డి, చంద్రమౌళి, రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్లు హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, వడ్డే శ్రీను, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, మనుబోలు వెంకట సుబ్బయ్య, రామ్ సామి రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు సుండుపల్లి మధుసూదన్ రెడ్డి,మురళి ఆచారి, రాజేష్ ఆచారి, హిమగిరి యాదవ్, కాజా మొహిద్దిన్, పాల్గొన్నారు.

ఐసియులో వైసీపీ ప్రభుత్వం

బెయిల్‌పై విడుదలైన కార్యకర్తలకు స్వాగతం పలికిన దేశం నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న వైకాపా ప్రభుత్వం ఐసియులో కొట్టుమిట్టాడుతుందని తెలుగుదేశం పార్టీ కడప ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి, కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి లు పేర్కొన్నారు. పుంగనూరు, అంగళ్ల వద్ద అల్లర్ల కేసులో అరెస్టు కాబడి, కడప సెంట్రల్ జైలులో ఉన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు 52 మంది ఆదివారం బెయిల్ పై విడుదలైన వారికి కడప నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు సెంట్రల్ జైలు వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లెల లింగారెడ్డి, రెడ్డప్ప గారి మాధవి విలేకరులతో మాట్లాడుతూ వైకాపా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టిడిపి నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులను చేసి తిరిగి గెలవాలనే అక్రమ కేసులు బనాయింప చేశారని వారు మండిపడ్డారు. వైకాపాకు అనుబంధ సంస్థగా పోలీసులు మారారని, పోలీసుల తీరును తప్పుపట్టారు. అంగళ్ళ వద్ద రాళ్లు వాళ్లే వేసి టిడిపికి చెందిన 500 మందిపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం దుర్మార్గమన్నారు. ఓడిపోతామన్న భయంతోనే అక్రమ కేసులు పెట్టి తిరిగి గెలవాలనే, రాజకీయ కుట్రలు చేస్తున్నారని చెప్పారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. రాబోవు ఎన్నికల్లో గెలిచి తీరుతామని ధీమా వ్యక్త పరిచారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు హరిప్రసాద్, గోవర్దన్ మాట్లాడుతూ వినాశకాలే విపరీత బుద్ధిగా ఈ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందని విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో ఏజెంట్లు ఉండకూడదని టిడిపి ఏజెంట్ల పై కేసులు పెట్టారన్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాష్ట్రంలో నియంత పాలన కొనసాగదని, రాబోవు ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు బుద్ధి చెప్పి నిరూపిస్తారని అన్నారు. జైలు నుండి విడుదలైన పుంగనూరు నియోజకవర్గ టిడిపి నాయకులు రమణా యాదవ్, కృష్ణయ్యలు మాట్లాడుతూ వైకాపా నేతలు ఏమి చెబితే అది అన్నట్లు, పోలీసులు కేసులు బనాయించి టిడిపి కార్యకర్తలను మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. అరెస్టు చేసిన మూడు రోజుల తర్వాత కోర్టుకు మమ్మల్ని హాజరు పరిచారన్నారు. టిడిపి జెండా ఇంటిపై ఉంటే వయస్సును చూడకుండా వైకాపా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని వారన్నారు. జైల్లో ఉండగా నా కుమారుడు చనిపోతే నేను పడ్డ బాధ, పగవాడికి కూడా రాకూడదని కృష్ణయ్య కన్నీళ్లు రాల్చగా, నాయకులు ఆయనను ఓదార్చారు.

ఆశాల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.సుభాషిని, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.చంద్ర శేఖర్, యూనియన్ జిల్లా కన్వీనర్ కె.కల్పన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగిన యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తలతో 24 గంటలు అనేక సర్వేలు చేయించుకుంటూ సర్వేలకు ఇవ్వవలసినవి కూడా ఇవ్వలేదని అన్నారు. ప్రజల హెల్త్ కార్డుల సర్వేని నిర్వహించాల్సింది ఒకరైతే ఆశాలే నిర్వహిం చాలని లేదంటే జీతాలు ఇవ్వమని అధికారులు బెదిరించి సర్వేలు చేయించు కుని సర్వేలకు వచ్చేటువంటి మొత్తాలను వాలంటీర్లకు ఇవ్వడం సరైనది కాదని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల కు 15వేల వేతనం పెంచిన జీవోను జారీ చేయాలని, క్యాజువల్ మెటర్నటీ సెలవులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆశా యూనియన్ జిల్లా నాయకులు మరియమ్మ, అమ్ములు,శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.

ఉండవల్లి రిట్‌పిటిషన్ దాఖలుపై టీడీపీ ఆగ్రహం

విశాలాంధ్ర- వేంపల్లె: స్కిల్‌డెవలప్‌మెంటు స్కామ్ కేసులో సమ గ్ర దర్యాప్తు చేయా లంటూ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ ఏపీ హైకోర్టులో రిట్‌ఇటిషన్ దాఖలుపై టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. వేంపల్లెలో ఆదివారం టీడీపీ సీనియర్ నాయకుడు షబ్బీర్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా రైతు విభాగపు అధ్యక్షుడు బాలస్వామిరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ నాలుగేళ్ల పాలనలో కోట్లాది రూపాయల ధనం దోపిడీకి గురైందని, ఈ విషయం ఉండవల్లికి కనిపించలేదా అని ప్రశ్నించారు. జెపి సంస్థకు ఇసుక లీసు లేనప్పటికీ సంస్థ ముసుగులో అక్రమంగా లక్షల టన్నుల ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని, వాటికి సంబంధించి జీఎస్టీ ఎక్కడ చెల్లించారో చెప్పాలని డిమాండ్‌చేశారు. ఎన్నికల ముందు మద్యం నిషేధం అమలు చేస్తామని హామీలమీదహామీలు ఇచ్చి తీరా అధికారం చేపట్టిన తర్వాత వాటి గురించి ఊసెత్తలేదన్నారు. ఈ విషయమై ఉండవల్లి ఏమి సమాధానం చెబుతారని సవాల్ విసిరారు. ఇప్పటికైనా ఏది అక్రమమో ఏది సక్రమమో తెలుసుకుంటే మంచిదని వారు హితవు పలికారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు ఎద్దుల శేషారెడ్డి, కృష్ణారెడ్డి, పివి రమన, నాగభూషణం, డివి సుబ్బారెడ్డి, అల్లాబకష్, మహబూబ్ షరీఫ్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-సిద్దవటం: సిద్దవటం గ్రామం దిగువ పేట ఆకుల వీధిలో రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు అతి కారి దినేష్ ఆధ్వర్యంలో310 క్రియాశీలక కిట్లను పంపిణీ చేశారు మీడియా సమావేశంలో అతికారి దినేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ తరఫున క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్న300 మందికి ఈరోజు జనసేన పార్టీ అధినాయకత్వం సూచన మేరకు కిట్లను పంపిణీ చేశామని ప్రమాదవ శాత్తు ఏదైనా జరిగితే తక్షణమే 50000/ రూపాయలు నగదు మృత్యువాత పడితే 5 లక్షల రూపాయలు వారి కుటుంబాలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని చెప్పారు ఏ రాష్ట్రంలో ఏ పార్టీ తీసుకొని నిర్ణయం మా పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకొని జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడుతున్నారని అతికారి దినేష్ అన్నారు రాబోయే పార్టీ తెలుగుదేశం, జనసేన పొత్తుతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి బి ఓబులయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ చైర్మన్ మునిస్వామి, జనసేన పార్టీ నాయకులు నాగరాజా పోలిశెట్టి శ్రీనివాసులు ఆవుల నాగేంద్ర విజయ్ ఏ చిన్న వెంకటయ్య ఆవుల రాజా, పసుపులేటి కళ్యాణ్ గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజధాని తరలింపుపై తులసిరెడ్డి ఫైర్

విశాలాంధ్ర-వేంపల్లె: రాజధానిని అమరావతి నుంచి విశాఖకు తరలించే విషయమై పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత రాష్ట్ర రాజధానిని అమరావతి నుంచి విశాఖకు తరలిస్తే ఎక్కువగా నష్టపోయేది సీమ వాసులే అన్నారు. దీని వల్ల రాయలసీమ ప్రజలు అనేక వ్యవ ప్రయాసాలకు గురవుతారన్నారు. ప్రస్తుతం రాజధాని రాష్ట్రానికి నడిబొడ్డున ఉండటంతో అన్ని ప్రాంతాల వారికి సౌకర్యంగా ఉందన్నారు. విభజన అనంతరం 8ఏళ్లుగా రాజధాని అమరావతి నుంచే పాలన కొనసాగుతోందన్నారు. వచ్చే విజయదశమి నాటికి రాజధానిని విశాఖకు తరలించాలని ఇక అక్కడి నుంచే పాలన సాగించాలని వైసీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రక తప్పిద మన్నారు. జగన్ రాయలసీమ వాసిగా ఉంటూ సీమకు ద్రోహం చేయడం చరిత్ర క్షమించదని, పైగా చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని దుయ్యబట్టారు. కాగా దేవాలయం వంటి అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా జగన్ తాను ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని, రాజధాని అమరావతి నుంచి పాలన ఉంటుందని చెప్పార న్నారు. ఈ విషయం పదేపదే చెప్పడంతో జగన్ మాటలు నమ్మి ప్రజలు మోసపోయారన్నారు. నాలుగేళ్లు అమరావతి రాజధానిగా పరిపాలన చేసి ఇప్పుడు స్వార్థం కోసం విశాఖ నుంచి పాలన సాగిస్తానని చెప్పడం సిగ్గుచేట న్నారు. ఆది నుంచి ఇప్పటికా కాంగ్రెస్‌పార్టీ అమరావతినే రాజధాని అని చెబుతూ వస్తోందన్నారు. రాజధాని విషయంలో కాంగ్రెస్ మాటతప్పదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతే ఉండాలన్నదే కాంగ్రెస్ సిద్ధాంతమన్నారు ఇప్పటికైనా రాజధాని అమరావతి నుంచి విశాఖనకు తరలించాలన్న నిర్ణయాన్ని వైసీపీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన సూచించారు.

పులివెందుల భారీ భూకుంభకోణం

వందలకోట్ల విలువైన భూముల దారాదత్తం- అవినీతి బాగోతంపై ప్రత్యక్ష పోరాటానికి సిద్ధం: ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి హెచ్చరిక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గ పరిధిలో భారీ భూకుంభ కోణం చోటు చేసుకుందని, సుమారు వందల కోట్ల విలువైన భూములు అప్పనంగా దారాదత్తం చేశారని, ఈ భూకుంభకోణంపై సమగ్ర విరాచణ జరిపించాలని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రానికి భూకుంభకోణం వివరాలను బయటపెట్టని పక్షంలో తామే స్వయంగా ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారపార్టీకి చెందిన కొంత మంది నాయకులు, స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే కొంత రెవెన్యూ సిబ్బంది, అలాగే కడప కలెక్టరేట్ కార్యాలయంలో పనిచేసే మరికొంత సిబ్బంది, మరికొంత మంది దళారులు కలిసి ఈ భూకుంభ కోణానికి తెరలేపారన్నారు. కలెక్టరు తిరస్కరించిన ఫైలును అక్రమ మార్గాన గుండి బయటకు తీసుకొచ్చి సుమారు14నకిలీ ఎన్‌వోసీలు సృష్టించి కలెక్టరు సంతరకం కూడా ఫోర్జరీ ద్వారా చుక్కల భూములను రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. ఈ కుంభకోణం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. సమగ్ర విచారణ చేపడితే అసలు సూత్రదారులు బయటకు వస్తారన్నారు. ఇదే విషయమై శనివారం సాయంత్రం భూ కుంభకోణం గురించి స్థానిక అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో ఆర్‌డిఓ ఫిర్యాదు చేశారన్నారు. కానీ ఇంత వరకు ఆర్‌డిఓ ఫిర్యాదుపై పోలీస్ అధికారులు స్పందించలేదన్నారు. ఎఫ్‌ఐఆర్ కూడా నమోదు చేయకపోగా విచారణ కూడా చేపట్టలే దన్నారు. ఈ కుంభకోణం వెనుక పెద్దశక్తుల అండదండలు ఉన్నా యని ఆరోపించారు. పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా భూకుం భకోణంపై సమగ్ర విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. పులివెందుల నియోజకవర్గ పరిధిలో జరిగి ఈ భూదందాపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు చేపట్టాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు రామగోపాల్‌రెడ్డి వెల్లడించారు.

మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

మానవహారం చేపట్టిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర -మదనపల్లి : రాష్ట్ర వ్యాపితంగా మున్సిపల్, కార్పొరేషన్లలో పని చేస్తున్న పారిశుద్ధ్య ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆదివారం మున్సిపల్ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులని పెర్మనెంట్ చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి గారు నాలుగున్నర సంవత్సరమవుతా ఉన్న పర్మనెంట్ కాదు కదా వారి ఊసే లేఖనా చేస్తామన్నారు అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారంగా మున్సిపల్ కార్మికులని 42 వేల మందిని పెర్మనెంట్ చేయాలని వర్షాకాలం మొదలయ్యి ఉన్నది 17 కార్పొరేషన్లో 72 మున్సిపాలిటీలు 33 నగర పంచాయతీలలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం పైన ఉన్నది కాబట్టి దయచేసి ప్రజల మలమూత్రాలు క్లీన్ చేస్తున్న కార్మికులకి మీరు ఇచ్చిన మాట ప్రకారం గా మున్సిపల్ కార్మికులని పెర్మనెంట్ చేయాలని పని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అడుగుతా ఉన్నాం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గా డిమాండ్ చేస్తా ఉన్నాం నేడు సెప్టెంబర్ 21 నుంచి 27 వరకు అసెంబ్లీ సమావేశాల్లో మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల పర్మినెంట్ చేయాలి , ఖాతాలు తెరవాలని,పాత పింఛన్ విధానం అమలు చేయాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు,ఇంజనీరింగ్ కార్మికుల పార్కు కూలీలకు, స్కూల్ స్వీపార్లకు కనీస వేతనాలు పెంచాలని తదితర పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మదనపల్లి మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు .ఈ యొక్క కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్, వరప్రసాద్,, ఇంద్రాణి, గోపాల్, మదనపల్లి టౌన్ ఉపాధ్యక్షుడు. తిరుమలప్ప, పృధ్వీరాజ్, వాసు, భాగ్యలక్ష్మి ఉమారాణి,శ్రీరాములు, లోకేష్, శ్రీనివాసులుకార్మికులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికి ఇల్లంతా జలమయం

చెట్టు నీడలో తలదాచుకుంటున్న వికలాంగులు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గొల్ల పల్లి గ్రామంలో దండు వెంకట య్య దండు జ్యోతి భార్యాభర్తలు ఇద్దరు వికలాంగులు ఎటువంటి ఆదరణ లేక నిర్జీవంగా ఉండిపోయారు. వాళ్ళకంటూ ఎవరూ లేరు వారికి వారే తోడు ఐదేళ్ల కిందట ఆరోగ్యకరంగా ఉన్నప్పుడు చిన్నపాటి అంగడి పెట్టుకొని కాలం గడిపేవారు ఐదు సంవత్సరాల నుండి నోట మాట పడిపోయి సరైన మాటలు రాకపోవడం ఏ పని చేయలేక అనారోగ్యంతో సరైన ఆస్పత్రి ఖర్చులు కూడా లేకపోవడం కుటుంబ పోషణకు డబ్బులు లేకపోవడంతో దీనస్థితిలో ఉన్నామని దండు వెంకటయ్య వారి భార్య దండు జ్యోతి తెలిపారు. వికలాంగుల హ్యాండ్ సైకిల్ కూడా లేక ఇబ్బంది పడుతున్నామని చిన్నపాటి మోతాదు వర్షం కురిస్తే ఇంటి పై భాగంలో నెమ్ముదిగి ఇంటి నిండా నీరు వచ్చి చేరుతుందని వానలు వస్తే ఇంట్లో కూడా ఉండలేకపోతున్నామని ఇల్లంతా వర్షం నీటితో జలమయమవుతుందని ఇంట్లో ఉండలేక చెట్టు నీడలో తలదాచుకుంటున్నామని మా సమస్యను దీనపరిస్థితి ప్రభుత్వ అధికారులు గమనించి ఆర్థికంగా ఇంటి అవసరానికి తన సైకిల్‌కు ఆదుకోవాలని దాతలు ముందుకు వచ్చి సహాయం చేయవలసిందిగా కోరడం జరిగింది.

మెగా వైద్య శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-కడప : నేడు కడప నగరంలోని మెడికేర్ హాస్పిటల్ లో డాక్టర్ మహ బూబ్ అలీ ఆధ్వ ర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 200 మందికి ఉచితంగా 3000 రూపాయలు విలువ గల షుగర్ పరీక్షలు, కొలెస్ట్రాల్, న్యూరోపతి, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఈ శిబిరానికి విచ్చేసిన అందరికి ఉచితంగా మందులు కూడా అందచేసారు. అనంతరం డాక్టర్ మహబూబ్ అలీ మాట్లాడుతూ మధుమేహం నివారణకు సమతుల్య ఆహారం అవసరం. పీచుపదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం, తక్కువ కొవ్వు పదార్థాలు మరియు కార్బోహైడ్రేట్‌లలో మితమైన ఆహారం రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుందన్నారు. వ్యాయామం ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో మరియు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. డయాబెటిక్ రోగులు వారానికి కనీసం 150 నిమిషాల ఏరోబిక్ వ్యాయామం చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. డయాబెటిక్ పేషెంట్లు కనీసం వారానికి రెండుసార్లు శక్తి శిక్షణ వ్యాయామాలను కూడా నేర్చుకోవాలి. మధుమేహం నరాల దెబ్బతినడం మరియు రక్త ప్రసరణ సరిగా జరగదు, ఇది పాదాల సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. డయాబెటిక్ రోగులు కోతలు, పొక్కులు మరియు పుండ్లు వంటి వాటిని ప్రతిరోజూ వారి పాదాలను తనిఖీ చేయాలి మరియు ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి అని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మెడికల్ రెప్‌లు, మెడికేర్ హాస్పిటల్ గౌతమి, భార్గవి, శిరీష రెడ్డి, సువర్ణ, మౌలాని, షాహిద్ పాల్గొన్నారు.

కలిసికట్టుగా చవితి వేడుకలు జరుపుకోవడం అభినందనీయం

విశాలాంధ్ర - రాజంపేట: కుల మతాలకు అతీతంగా వినాయక చవితి వేడుకలను జరుపుకోవడం అభినంద నీయ మని మన్నూరు ఎస్సై భక్తవత్సలం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కే బోయినపల్లి గ్రామంలో శ్రీ భావన ఋషి బద్రావతి దేవస్థానం వద్ద ఉన్నటువంటి శ్రీ వరసిద్ధి వినాయక స్వామి 16 వ వార్షికోత్సవంలో భాగంగా లడ్డూ వేలంపాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేలంపాటకు ముఖ్యఅతిథిగా మన్నూరు రూరల్ ఎస్సై భక్తవత్సలం ముఖ్య అతిథిగా హాజరై వేలంపాటలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా కుల మతాలకతీతంగా వినాయక చవితిని జరుపుకోవడం సంతోషించదగ్గ విషయమని, అలాగే ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండాలని బోయినపల్లి గ్రామ ప్రజలకు సూచించారు. అనంతరం లడ్డు వేలం పాటలో గెలుపొందిన మేడా చిన్న ఓబులేసు కుమారులకు స్వామి వారి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన నల్లగంగమ్మ తల్లి ఆలయం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన సంబేపల్లె లోని శ్రీదేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం ఆదివారం భక్తులుతో కిటకిటలాడింది.వేకువ జామునే పూజలు ప్రారంభమయ్యాయి. దేవరరాయిని భక్తితో భక్తులు పూజించి చిన్న పిల్లలు నుంచి పండు ముసలి వాళ్ళ వరకు పొర్లారు. పెద్దయెత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఆదివారం ఉరుములు, మెరు పులతో ఉదయం 5:30 కు భారీ వర్షంకు బ్రహ్మంసాగర్‌కు వెళ్లే సమీపంలో వీరభద్రాపురం గ్రామంకు చెందిన రవికుమార్‌రెడ్డి అనే రైతు తన తల్లి గేదుకు పాలు తీసేందుకు బర్రె దగ్గరకు వెల్లగానే ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో పిడుగు పడటంతో ఆ షాక్‌కు గేదె మృతిచెందింది. దాని విలువ సుమారు రూ.80వేలు ఉంటుంది. ఆ వృధ్ధురాలు అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నిమజ్జనానికి తరలిన విఘ్నేశ్వరుడు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆలయ సమీపంలో గత ఏడు రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న విఘ్నేశ్వరున్ని నిమజ్జనానికి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగా వైభవంగా తరలించారు. తోట్లపల్లె అచలానంద ఆశ్రమం వద్ద మఠాధిపతులు శ్రీవిరజానంద స్వాముల వారి ఆధ్వర్యంలో విఘ్నేశ్వరున్ని నిమజ్జనానికి తరలించారు. అంగరంగ వైభవంగా మేళతాళాలలతో, మంగళ వాయిద్యాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పలు నిన్యాసాలతో రంగుల హరివిల్లు, కోలాటాలతో తరలించారు. ప్రభునగర్‌లో వెలసి ఉన్న విఘ్నేశ్వరున్ని కూడ నిమజ్జనానికి తరలించారు. బాణాసంచాలతో, మంగళవాయిద్యాలతో తరలించారు. ప్రభునగర్‌లో జోగయ్య కుటుంబసభ్యులు అన్నదానం చేశారు. అదేవిధంగా వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆలయ సమీపంలో ఉన్న విఘ్నేశ్వరున్ని వద్ద అన్నదానం చేశారు. నియజ్జనానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ విద్యాసాగర్ ప్రత్యేకంగా చొరవ చూపించారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

లింగాలలో భారీ వర్షం

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండల వ్యాప్తంగా భారీ వర్షం కురి సంది. అనుకోకుండా వచ్చిన వర్షానికి వాగులు, వంకలు ప్రవహించాయి. శనివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభ మైన ఈ వర్షం ఆదివారం వేకువ జాము వరకు మండల వ్యాప్తంగా కురిసింది. వరుసగా శని,ఆదివారం రెండురోజుల పాటు మంచి వర్షపాతం నమోదు కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం తెల్లవారు జామున వరకు నాలుగు సెంటీమీటర్లు, ఆదివారం తెల్లవారు జాము వరకు సుమారు 5.9సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ వర్షాలు సాగులో ఉన్న పంటలకు ఎంతో ఉపయోగమని రైతులు తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారం భమై జూన్ నుంచి ఇంత వరకు వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇక కరువు మాట వినాల్సి వస్తుందని ఆందోళనకు గురవుతున్న సమయంలో ఈ వర్షాలు ఊరటనిచ్చాయి. వాగులు, వంకలు ప్రవహించడం వల్ల భూగర్భ జలాల నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు వెల్లడించారు. లింగాల - బోనాల వెళ్లే రహదారిలో రేగడివంక వల్ల రోడ్డు సగబాగం కోతకు గురైంది. కె చెర్లోపల్లె పంట పొలాలల్లో వర్షపునీటి నిల్వ రైతులకు స్వల్పంగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది. మొత్తంమీద భారీ వర్షం కురవడంతో రైతులు హర్షంవ్యక్తంచేశారు.

వినియోగదారులకు అందుబాటులో ఆటోమోటివ్ వర్క్‌షాపు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రయివేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అత్యాధునిక సర్వీసు కేంద్రాన్ని నగరంలో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి ఒక ప్రకటనలో తెలిపారు. అశోక్ లేలాండ్ సంస్థకు సంబంధించిన అతి పెద్ద డీలర్లలో ఆటోమోటివ్ ఒకటి అన్నారు. మాన్యుఫాక్చరర్స్ ఈ ఆటోమోటివ్ ప్రాంతంలోని వినియోగదారులకు సేవలను అందించేందుకు ప్రారంభించినట్లు తెలిపారు. ముఖ్యంగా టిప్పర్లు, ట్రావెల్ బస్సులు, ఐసివి గూడ్స్ వాహనాలు రోజురోజుకు పెరుగుతున్నాయని వీటిని దృష్టిలో ఉంచుకుని కస్టమర్ అవసరాల రీత్యా ఈ వర్క్‌షాపును స్థాపించి నట్లు తెలిపారు. వాణిజ్య వాహనాల వర్క్‌షాపులో అగ్రగామిగా ఉందని తెలిపారు. అశోక్ లేలాండ్ యొక్క బెస్ట్ ఇన్ క్లాస్ ఉత్పత్తులతో పాటు కస్టమర్ల అవసరాలపై పూర్తి స్థాయి సర్వీసును అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

12వ రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మైదుకూరు టిడిపి నియోజకవర్గం ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం పట్నంలోని పొద్దుటూరు రోడ్డు లో బాబు తో మేము సైతం అంటు 12వ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఆయనతోపాటు మైదుకూరు నియోజకవర్గ టీడీపీ అనుబంధ విభాగం తెలుగు యువత కమిటీ సభ్యులు, నాయకులు మరియు కార్యకర్తలు ఈ దీక్షలో పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో విద్యార్థులే కీలకం

విశాలాంధ్ర-వేంపల్లె: నేటి సమాజాభివృద్ధిలో విద్యార్థులే కీలక మని ఇడుపులపాయ ట్రిపుల్ఐటీ డైరెక్టరు సంధ్యారాణి అన్నారు. వేంపల్లె మండలం ఇడుపులపాయ ట్రిపుల్ఐటిలో జాతీయ సేవా సమితి దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సామాజిక సేవలు అలవరచుకోవాలన్నారు. ఈ దేశ భవిష్యత్ యువత మీదే ఆధారపడి ఉందన్నారు. యువత సన్మార్గంలో పయనిస్తే సమాజం కూడా పురోభివృద్ధి చెందుతుం దన్నారు. ఈ దేశం మనకేమిచ్చిందనే కంటే దేశానికి మనమేమి చేశామన్నదే ముఖ్యమన్నారు. ఓఎస్డీ గంగిరెడ్డి మాట్లాడుతూ దత్తత తీసుకున్న గ్రామాలల్లో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా సేవలందించడం గొ& విషయమన్నారు. ఇది వరకు వారు అందించిన సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు మధుసూదన్‌రెడ్డి, దీప్తి, విశ్వనాథరెడ్డి, రాము, రమేష్, రామసుబ్బయ్య, అనూషరాజ్, రోజర్‌బిన్ని పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సొంత నిధులతో రెండు బోర్లు ఏర్పాటు

విశాలాంధ్ర-సిద్దవటం : రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి సొంత నిధులతో మాధవరం-1 గ్రామ పంచాయతీలోని, పార్వతీ పురంలో రెండు బోర్లు ఏర్పాటు చేసినట్లు మాధవరం -1 సర్పంచ్ అవ్వారు జానకి రామయ్య, మాజీ సర్పంచ్ మేకపాటి సుబ్బారెడ్డిలు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మాధవరం-1 గ్రామ పంచాయతీ లోని పార్వతీపురం గ్రామంలో ఇటీవల ఎమ్మెల్యే సందర్శించారు. ఈ మేరకు పార్వతీపురం గ్రామ ప్రజలు నీటి సమస్యను పరిష్కా రించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం పార్వతీపురం నాగలమాను వీధిలో ఒకటి, సీతల గంగమ్మ గుడి ముందు ఒకటి చొప్పున రెండు బోర్లను వేయించి నీటి సమస్యను పరిష్కరించినట్లు వారు తెలిపారు.

టోఫల్ నోడల్ అధికారిగా డివిఎస్ ప్రసాద్ రెడ్డి నియామకం

విశాలాంధ్ర-సిద్దవటం: కడప జిల్లాలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిచయం చేసినటు వంటి టోఫల్ అనే కోర్సు కు సంబం ధించి అందులో ఉన్న ఇబ్బందులను విసిరికరించడానికి, పరిశీలించడానికి సిద్దవటం మండలంలోని డివిఎస్ ప్రసాద్ రెడ్డి అనే టీచర్ని నోడల్ అధికారిగా నియమిస్తూ ఆదివారం కడప జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈయన రాబోయే రోజులలో పాఠశాలలో టోఫల్ కోర్సుకు సంబంధించి ప్రగతిని పరిశీలిస్తూ అందులో ఉన్నటువంటి ఇబ్బందులను తొలగిస్తూ జిల్లాలోని ఇంగ్లీష్ ను బోధించే ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు అత్యంత సులభరీతిన దీనిని అందించడం కోసం ఈ నియామకాన్ని చేపట్టారు. జిల్లాలో ఈ కోర్సును అత్యంత పగడ్బందీగా అమలు చేసి రాష్ట్రంలో జిల్లాని ముందు వరుసలో నిలపడానికి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇంగ్లీషు ఎక్స్పర్ట్ గా పరిగణింపబడుతున్న ఇతని సేవలు జిల్లా వ్యాప్తంగా అమలు కావడంపై జిల్లాలోని టీచర్లు మరియు సిద్దవటం మండలంలోని టీచర్లు అభినందనలు తెలిపారు.

బాబు కోసం మేముసైతం దీక్షలో పాల్గొన్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగు దేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా 13వ రోజు ప్రొద్దుటూరు నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు టీబీ రోడ్డులో నిరాహార దీక్షలో భగత్‌సింగ్ కాలనీకి చెందిన పట్నం మహబుబ్ బాష, గోపవరంకు చెందిన నాగారపు రమణ, శ్రీధర్, మాజీ వార్డ్‌మెంబర్ నరసిం హులు, దస్తగిరి, గగ్గుటూరు గఫార్‌బాష, బాల పుల్లయ్య, సుబ్రమణ్యం ఆచారి, కుప్పిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, ద్వారకా నగర్‌కు చెందిన మార్తల వెంకటసుబ్బారెడ్డి, రాయపాటి బాలపుల్లయ్య, వెంకటకృష్ణయాదవ్‌లు పాల్గొన్నా రు. వీరికి మద్దతుగా మండల కన్వీనర్ బోడెల బాబుల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ వైఎస్ జబీవుల్లా, మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, టీడీపీ బీసీ దేవాంగ సాధికారకమిటి రాష్ట్ర సభ్యుడు సివి మధుబాబు, టీడీపీ బీసీ దేవాంగ సాధికారకమిటి జిల్లా కన్వీనర్ అంపావతిన నాగసుబ్బరాయుడులు పాల్గొన్నారు. బాబు కోసం మేము సైతం అంటూ అంటూ ప్లకార్డులు చేతబట్టి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజకీయ లబ్ధికోసం చంద్రబాబును అరెస్ట్ చేశారని నేతలు మండిపడ్డా రు. చంద్రబాబుకు బెయిల్ వచ్చే వరకు తమ పోరు ఆగదని వారు తెలిపారు.

మానవత రూ.5వేలు వితరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలికకు చెందిన పాపులమ్మ అనే పేద మహిళకు ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు రూ.5వేలను వితరణ చేశారు. స్థానిక గౌతమ్ పాఠశాలలో చైర్మన్ రఘురామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎస్.రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఉపకరించే ఎన్నో సేవా కార్యక్రమాలను మానవత సేవా సంస్థ కొనసాగిస్తుండడం హర్షనీయ మన్నారు. సంస్థకు తమవంతు సహకారం అందించేందుకు కూడా సిద్దంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం సంస్థ సభ్యత్వ నమోదు అంశంపై చర్చిం చారు. అలాగే సంస్థ జమ ఖర్చులను పట్టణ శాఖ అధ్యక్షులు జీరెడ్డి మల్లి కార్జునరెడ్డి ఆధ్వర్యంలో విశ్లేషించారు. తదనంతరం ముఖ్యఅతిథి రామాంజ నేయరెడ్డిని సంస్థ ప్రతినిధులు దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కల్లూరు గంగాధర్‌రెడ్డితో పాటు రామమోహన్, కత్తి ప్రతాప్‌రెడ్డి, యాపరాల సాంబశివారెడ్డి, మేడా రమేష్‌బాబు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న రోడ్లు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్రప్రదే శ్లోని వైయస్సార్ జిల్లా కడప పట్టణంలోని 40 డివిజన్ ఎస్బిఐ కాలనీ మరియాపురంలో చిన్నపాటి వర్షానికి డ్రైనే జీ వ్యవస్థ సరిగా లేకుం డా ఉండటం వలన రోడ్లో చెరువులను తలపిస్తున్నా యని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిమండలం విజయ్ సుశీల్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి సొంత జిల్లాలోనే ఈ విధంగా అభివృద్ధికి నోచుకోలేదు అంటే రాష్ట్రము ఏ విధంగా అభివృద్ధిలో ఉందో వస్తుందని జిల్లా ఇన్చార్జ్ అయినటు వంటి ఆదిమూలపు సురేష్ శాఖ మున్సిపల్ శాఖ మంత్రి అయిన ఈయన ఇన్చార్జి జిల్లా ముఖ్య పట్టణమైనటువంటి కడపనే అభివృద్ధి చేసుకోలేని ఈ మంత్రి రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా చేస్తారో చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని అతి త్వరలోనే ప్రజలు మీకు చరమగీతం పడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తీవ్రం గా ఖండిం చారు. ఈ కార్యక్రమంలో బాస్కో, మధు, పుత్తూరు రాజు, శబ్బు, పాల్గొన్నారు.

రామాపురం పుణ్యక్షేత్రంలో ఉత్తర ద్వార దర్శనం

విశాలాంధ్ర - కమలాపురం : మండలం పరిధిలోని రామాపురం మహా పుణ్యక్షేత్రంలో శ్రీమహాలక్ష్మీ మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవతామూర్తులు కొలువైన ఆలయం లో సోమవారం భాద్రపద శుక్ల ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేయనున్నారు. ఆదివారం ఆలయ నిర్వహకులు ఓ ప్రకటన తెలియజేస్తూ ప్రతి మాసంలో శుక్లపక్ష ఏకాదశి సందర్భంగా ఈ ఆలయంలో ఉత్తర ద్వార ప్రవేశం చేసి దేవదామూర్తులను దర్శించుకునే మహత్తర భాగ్యం కలుగుతోంది. పరివర్తన ఏకాదశిగా పిలువబడే భాద్రపద మాస శుక్లపక్ష ఏకాదశి నాడు ఉత్తర ద్వారం నుంచి ఆలయంలోకి ప్రవేశించి హరిహరాదులను దర్శించుకుంటే సకల శుభాలు చేకూరుతాయని ఆలయ చరిత్ర చెబుతోంది. పాల సముద్రంలో నాలుగు నెలల యోగ నిద్ర కు వెల్లిన మహావిష్ణువు ఎడమ వైపుకు ఈ ఏకాదశి నాడు తిరుగుతాడు కాబట్టి ఏకాదశిని పరివర్తన ఏకాదశిగా పురాణాలు పేర్కొంటున్నాయి. ఈ ఏకాదశి సందర్భంగా ఆలయానికి విచ్చేసి భక్తాదులకు అన్ని రకాల సదుపాయాలు ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రం ఐదున్నర గంటలకు ఆలయ మాడవీధులలో గరుడ వాహనంపై మహాలక్ష్మి మోక్ష నారాయణ స్వామిని ఊరేగించనున్నారు.

అంతర్జాతీయ హాకీ పోటీల నిర్వహణకు కృషి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం లో నూతనంగా ఏర్పా టు చేసిన క్రీడా మైదా నంలో అంతర్జా తీయ హాకీ పోటీల నిర్వహణ కు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు చాణక్యరాజ్, కార్యదర్శి హర్షవర్దన్, ఉపాధ్యక్షుడు సూర్యప్రకాష్, కోశాధికారి థామస్‌లు తెలిపారు. పులివెందుల పట్టణంలో నూతంగా నిర్మించిన హాకీ టర్ఫ్ క్రీడామైదానం పరిశీలించారు. అంతకు ముందు స్థానిక విజయాగార్డెన్‌లో ఈ ఏడాది జరుగబోయే హాకీ పోటీల నిర్వహణ క్యాలెండరు, క్రీడాకారుల రిజిస్ట్రేసన్, కొత్త జిల్లాల ఎన్నికలు తదితర అంశాలపై బోర్డు సభ్యులతో వారు చర్చించారు. వారు మాట్లాడుతూ వసతి భవనం పరిశీలించిన పిమ్మట నివేదికను హాకీ ఇండియా వారికి పంపిస్తామన్నారు. మంచి ఆహ్లాదకరవాతావరణం. విశాలమైన మైదానం, అంతర్జాతీయస్థాయిలో పోటీల నిర్వహణకు సంబంధించిన వసతులు ఉండటం గొప్పవిషయమన్నారు. క్రీడాకారులకు ఇంతటి చక్కటి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డిలకు వారు ప్రత్యేక అభినంద నలు తెలిపారు. కార్యక్రమంలో హాకీ అకాడమీ సభ్యులు శ్రీనివాసులు (కడప) శేఖ ర్ (పులివెందుల), వివిధ జిల్లాల హాకీ అకాడమీ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియ ర్ క్రీడాకారులు, పులివెందుల హాకీ నిర్వాహకులు, హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగ పదోన్నతుల్లో రిజర్వేషన్ కొనసాగించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : దళిత హక్కు ల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సం ఘం జిల్లా అధ్యక్షుడు బందేల ఒబయ్య అధ్య క్షతన ఎస్సీ ఎస్టీ ఉద్యో గుల పదోన్నతుల రిజర్వేషన్ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు రద్దు చేసే అధికారము ఎవరికీ లేదని, ఇది ఆర్ఎస్ఎస్ బిజెపికి కుట్రని, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్వతంత్ర నిర్ణయం తీసుకునే పరిస్థితుల్లో లేరని తెలియజేశారు.. భవిష్యత్తులో రిజర్వేషన్లు లేకుండా చేయాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర బడుతున్నాయని దీన్ని తిప్పి కొట్టడం కోసం ఎస్సీ ఎస్టీ సంఘాలన్నింటిని ఐక్యత పరిచి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలియజేశారు.. అందులో భాగంగానే అక్టోబర్ రెండవ తేదీన కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉపాధ్యాయ సంఘాలు ఉద్యోగ సంఘాలతో కలిపి ధర్నా నిర్వహిస్తున్నామని తెలియజేశారు.. కాకినాడలో జరుగుతున్న భారీ బహిరంగ సభ కు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరి కొండయ్య, ఎస్టీ ఎస్సీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శివార్జున, బీటీఏ కోశాధికారి రామాంజనేయులు, ఉపాధ్యక్షులు రామసుబ్బయ్య, మధుసూదన్ రావు, జయ రాములు, దళిత హక్కుల పోరాట సమితి ముఖ్య సలహాదారులు రామాంజనేయులు పాల్గొన్నారు.

నేటి నుంచి సిద్దవటంలో ఉరుసు మహోత్సవం

విశాలాంధ్ర-సిద్దవటం: మండల కేంద్రమైన సిద్దవటం ఎగువపేటలోని చారిత్రాత్మకమైన ఆస్తాన-ఎ- ఫత్తుమియ్యా మసీద్ మిలాద్-ఉన్-నబి-సందర్భం గా సోమవారం నుంచి ఉరుసు మహోత్సవం జరుగునని ముత్తవల్లి సయ్యద్ అబ్దుల్ అజీజ్ ఖాద్రి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం గంధ మహోత్సవాన్ని ఆసారే షరీఫ్ ఇంటి వద్దనుంచి మేళ తాళాలతో ఊరేగింపుగా మసీదుకు చేరుతుందన్నారు. అక్కడ గంధంను పతేహా నిర్వహిస్తా రన్నారు. మంగళవారం ఉరుసు సందర్భంగా మహమ్మద్ ప్రవక్త వస్తువులను ప్రదర్శిస్తారన్నారు. గంథం, ఉరుసు జరుగు రెండు రోజులు అన్నదాన కార్యక్రమం జరుగునన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉరుసు మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

క్యాడర్‌ను భయపెట్టేందుకు వైసీపీ కుట్రలు

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక రైల్వే గేట్ సమీపంలోని తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో వద్ద మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నీ అరెస్టను నిరసిస్తూ 12వ రోజుకు కమలాపురం మండల నాయకులు ఆధ్వర్యం లోని రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపేందుకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వర్గాలతో గత 12 రోజులుగా రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. టిడిపి క్యాడర్ ను భయ పెట్టేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. వేల కోట్లు అవినీతి పాల్పడిన నాయకులు దర్జాగా తిరుగుతున్నారు ఆయన తెలిపారు. కేవలం ఆరోపణలు ఎదు ర్కొంటున్న చంద్రబాబును విచారణ పేరుతో అరెస్ట్ చేశారు. మాజీ సీఎం చంద్ర బాబు ఖచ్చితంగా ఎలాంటి అవినీతి మరక లేకుండా బయటకు వస్తారు ఆయన తెలిపారు రానున్న2024 ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి తిరుగులేని ఆధిక్యత నిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాఘవరెడ్డి మైనార్టీ నాయకుడు ఖాదర్ భాషా నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి మాజీ చైర్మన్ ఆరోగ్య కేంద్రం జంపాల నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి శీలం ప్రభాకర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శంకర్ యాదవ్ మల్లేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓపిఎస్‌ను అమలు చేసే వరకు ఉద్యమం ఆగదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చే జిపిఎస్ బిల్లును ఉద్యోగ ఉపాధ్యాయులం దరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, పాత పింఛన్ అమలు మాత్రమే ఉద్యోగులు కోరుకుంటు న్నారని, కావున పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఏపీఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద ప్లకార్డులతో జరిపిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, చత్తీస్గఢ్ రాష్ట్రాలు ఓ పి ఎస్ ను అమలు చేస్తున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వము మాత్రం కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు అంటుంది. సిపిఎస్ అనేది రాష్ట్ర పరిధిలోని అంశం కాబట్టి దానిని రద్దు చేసి సిపిఎస్ స్థానంలో జిపిఎస్ ను కాకుండా ఓ పి ఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల, ఉపాధ్యాయుల జీతం నుండి ఎటువంటి కాంట్రిబ్యూషన్ లేని పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ టి ఎఫ్ జిల్లా గౌరవ, ప్రధాన కార్యదర్శులు ఆవుల శ్రీనివాసులు, ఏ రామచంద్రలు మాట్లాడుతూ పాదయాత్రలో ముఖ్య మంత్రి ఇచ్చిన మాట ప్రకారమే ఓ పి ఎస్ ను అమలు చేయా లని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యా యు లందరూ తీవ్రంగా వ్యతిరేకించే జిపిఎస్ ను విధానాన్ని బలవంతంగా రుద్దడం తగదన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తు న్నడంతో జిపిఎస్ ను తీసుకురావడం అన్యాయమని, ఈ చర్యను ఉద్యోగ, ఉపాధ్యా యులందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, ఉద్యోగ ఉపాధ్యాయులపై జిపిఎస్ బిల్లును బలవంతంగా రుద్దితే పోరా టాల ద్వారా పాత పింఛన్ విధానాన్ని సాధించుకుంటామని తెలిపారు. కాబట్టి ప్రభుత్వము కలయ పని లేకుండా తక్షణమే పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు జాన్ సార్, జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్, నాగరాజు, సలాం, సాగర్ మండల నాయకులు ఎల్ రవి శంకర్, అయ్యవారు రెడ్డి, రవి పాల్గొన్నారు.

రచయిత బొమ్మిశెట్టికి ఘన సన్మానం

విశాలాంధ్ర - మైదుకూరు : వన్నూ రమ్మ ఎదురులేని పాలెగత్తె పుస్తక రచ యిత బొ మ్మిశెట్టి రమేష్ కు పత్రా సంఘం వారు ఆది వారం అనంతపురం పట్టణంలోని రుద్రంపేట యాదవ కళ్యాణమండపంలో ఘనంగా సన్మానించారు.ఈ యాదవ కళ్యాణ మండపంలో అనంతపురం పత్రా కులస్తుల సమ్మేళనం- భవిష్యత్తు కార్యాచరణ జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ఎదురులేని పాలెగత్తె పుస్తకం అత్యంత ప్రజాదరణ పొందిందని అన్నారు. దేశవ్యాప్తంగా కూడా వన్నూర మ్మ ఎవరు అని ఇంటర్నెట్లో వెతకడం ఎక్కువైందని రచయిత తెలిపారు.సన్మాన కార్యక్రమం లో పత్రా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దపోతూ హనుమంత నాయుడు, పత్రా సంఘం సలహాదారు డు పెద్దపోతు ఆంజ నేయులు, బ్రహ్మంగారిమఠం వైస్ ఎంపీపీ రాజశేఖర్ నాయుడు, ఎంబిసీ డైరెక్టర్ నాయిని రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షుడు పత్రా లక్ష్మీనారాయణ, పత్రా సంఘం రాష్ట్ర ఆర్గనైజర్ తలుపుల శ్రీనివాస నాయుడు, హైదరాబాద్ మంచాల వెంకటేష్, పత్రా నాగార్జున పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని విశేష స్పందన



విశాలాంధ్ర - చెన్నూరు : ఎంపీ ఎస్ ఎస్ ఎస్ డైరెక్టర్ రెవ ఫాదర్ తలారి బాలరాజు ఆధ్వ ర్యంలో చెన్నూ రు ఆర్ సి ఎం చర్చి ప్రాంగణం నందు ఉచిత నేత్ర వైద్య శిబిరం విశేష ఆదరణ పొందినదని, వందలాదిమంది పాల్గొని కంటి పరీక్షలు చేయిం చుకుని మందులను కళ్ళజోడుల ను ఉచితంగా పొందారని, కడప మేత్రాసన కోశాధికారి రెవ ఫాదర్ పెండ్లికట్ల దేవదాస్ అన్నారు. కడప అపోస్తులిక పాలన అధికారి మోస్ట్ రెవ బిషప్ డాక్టర్ శ్రీ శ్రీ శ్రీ గాలి బాలి తండ్రి గారి ఆదేశాల మేరకు, ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని విచారణ గురువు రెవ ఫాదర్ పీటర్ ప్రభాకర్, బిషప్ సెక్రటరీ రెవ ఫాదర్ చైతన్య, నేత్ర వైద్యులు గురు అభిలాష్, మదర్ కేథరిన్, చెన్నూరు గ్రామ పంచాయతీ సెక్రటరీ, రామ సుబ్బారెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఉచితంగా సేవలు అందించిన అభిలాష్ నేత్ర వైద్య ఆసుపత్రి ప్రొద్దుటూరు వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎస్ ఎస్ ఎస్ సంస్థ సిబ్బంది ఉపదేశి బాలస్వామి, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాప కులు మడగలం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్త జీవిత చరిత్రపై పోటీ పరీక్షలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని అయేషా నగర్ లోని అయేషా స్కూల్లోని మొహ మ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర గురించి పోటీ పరీక్షలు నిర్వహించినారు. సాయి పేటలోని ఆస్థాన భోగ్దధి కమిటీ వారి ఆధ్వర్యంలో ఈ పరీక్ష పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు విఎస్ అమీర్‌బాబు పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసర్అలీ, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ రెహ్మాన్, ముస్లిం సోదరులు, సోదరీమణు లు, బాల బాలికలు, మరియు ముస్లిం మత పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (ఎస్ఐఆర్‌డీఎస్) ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో జమ్మలమడుగు మండలంలోని పి.సుగుమంచిపల్లె గ్రామానికి చెందిన స్వర్గీయ ఒంటెద్దు రామసుబ్బారెడ్డి వర్ధంతి సంధర్భంగా ఆయన కూతురు ఎన్ఆర్ఐ ఒంటెద్దు వరలక్ష్మి, అల్లుడు వి.రామకృష్ణారెడ్డిల సహకారంతో ఆదివారం పల్లవోలు గ్రామసమీపంలోని శ్రీఅవధూ త కాశిరెడ్డినాయన వృద్ధాశ్రమంలో 30మంది వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, అల్పాహారం(టిఫిన్) ఏర్పాటుచేశారు. ఈ సంధర్భంగా ఎస్ఐఆర్‌డీ సొసైటీ అధ్యక్షులు ఎంవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉన్న వారిని తప్పకుండా ఆదరించా లని అన్నారు. బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం ప్రతి మనిషి జీవితంలో తప్పవని అన్నారు. పిల్లలు తల్లిదండ్రులను పట్టించు కోకపోవడం వల్ల చాలామంది ఆశ్రమా లను ఆశ్రయిస్తున్నా రన్నారు. బాల్యం నుంచే పిల్లలకు తల్లిదం డ్రుల పట్ల బాధ్యతను నేర్పాలన్నారు. వృద్ధులకు అన్ని రకాల సేవలు చేస్తున్న ఆశ్రమ నిర్వాహకులు వెంకటయ్యను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒంటెద్దు సుదర్శన్‌రెడ్డి వారి కుటుంబసభ్యులు ఎస్ఐఆర్‌డీసొసైటీ కార్యదర్శి ఒంటెద్దు చెన్నమ్మ, సభ్యులు చంద్రఓబులరెడ్డి, రమణమ్మ, గంగాభవాణి పాల్గొన్నారు.

నిరాహార దీక్షకు జనసేన సంఘీభావం



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా పట్టణంలోని స్థానిక శివాలయం కూడలిలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు 12వ రోజు నిరాహీర దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు జనసేన పార్టీ కార్యక్రమాల కమిటి సభ్యులు జీలాన్‌బాష, పత్తి శివకళ్యాన్‌రెడ్డి, సుంకరమురళీ, నాయబ్‌సోహెబ్, పొన్నతోట వెంకటేష్, తాళ్లమాపురం నొస్సం అశోక్‌తో పాటు కార్యకర్తలు సంఘీభావం తెలుపుతూ దీక్షలో పాల్గొన్నారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులను అక్రమ అరెస్ట్ చేయిస్తున్నా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం కక్షపూరిత విధానాలతోనే పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ఈ దీక్షలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, వెలవలి మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, మాజీ శివాలయం చైర్మెన్ పల్లా శంకర్‌నారాయణ, మాజీ కౌన్సిలర్లు వద్దిబాలుడు, తేదేపా పార్లమెంట్ సెక్రటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, బోనం గురివిరెడ్డి, మైనార్టీ నాయకులు గఫార్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా

ఘనంగా ఘననాధుని నిమజ్జనం

విశాలాంధ్ర - సుండుపల్లె: మండల కేంద్రానికి సమీపంలోని చిన్నంశెట్టిపల్లెలో 7 రోజులు ఘనంగా పూజలు అందుకొని ఆదివారం ఉదయం నుండి వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని సుధాకర్ దంపతులు ఏర్పాటు చేశారు. తెలుగు దేశం పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు వెంకట రమణ, తెదేపా నాయకులు రామాంజులు తోట రవీంద్ర, నాగేశ్వర వెంకటరమణ, హరి తోపాటు గ్రామస్తులు మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో బాణ సంచాలు పేలుస్తూ డిజే గణనాథుని ఊరేగింపు పురవీధుల్లో నిర్వహించారు. అలాగే మండల వ్యాప్తంగా పలు గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన గణనాథులను కృష్ణారెడ్డి చెరువులోకి నిమజ్జనానికి తరలించారు.

ఘనంగా టౌన్ బ్యాంక్ 99వ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -మదనపల్లి: పట్టణంలోని టౌన్ బ్యాంక్ 99వ వార్షికోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్యాంగ్ పర్సన్ ఇంచార్జ్ మరియు డివిజన్ సహకార అధికారి ఎం శ్యాం ప్రకాష్ రెడ్డి అధ్యక్షత వహించారు. వార్షిక నివేదిక సమర్పించిన సీఈవో పివీ ప్రసాద్ మాట్లాడుతూ 2002 2003 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ను వివరించారు. ఈ సంవత్సర బ్యాంకు డిపాజిట్లు 86 కోట్లు 75 లక్షలు ఉన్నాయని బ్యాంక్ ఇచ్చిన హక్కు 58 కోట్ల 70 లక్షలుగా చూపించారు. 24 /06/1924 సంవత్సరం బ్యాంకు ప్రారంభించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. రిజర్వ్ బ్యాంక్ నుంచి తాజా నిబంధనలు ప్రకారం నిరంతరం నిరంతక ఆస్తులను గుర్తించుతున్నదన్నారు. ఏ సైదులు లేకుండా పట్టణంలో బంగారు ఒక రుణాలు మంజూరు చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సభ్యులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మేనేజర్లు సుధారాణి జయచంద్ర నాయుడు రవిచంద్ర రెడ్డి రాధిక రాజశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన కేజీబీవీ విద్యార్థినిలు

విశాలాంధ్ర-సుండుపల్లె :కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయురాలు శివశృతి ఆదివారం తెలిపారు.ఈనెల 22వ తేదీన రాజంపేటలో జరిగిన పోటీలలో విద్యార్థినిలు రాణించినట్లు తెలిపారు. అండర్– 17 కబడి పోటీలలో నాగలక్ష్మి, త్రో బాల్ అండర్ –17లో నాగజ్యోతి, నాగలక్ష్మి త్రో బాల్ అండర్–14లో సౌజన్య, దివ్య, దీక్ష, సొష్ణవి ఉత్తమ ప్రతిభను కనబరిచారని వ్యాయామ ఉపాధ్యాయులు రోహిణి లతో పాటు విద్యార్థులను అభినందించారు.త్వరలో జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో రాణించాలని విద్యార్థినిలను అభినందించారు. క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం లభిస్తుందని తెలియజేశారు.

ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు సదవకాశం :ప్రిన్సిపాల్ నిర్మల

విశాలాంధ్ర-పీలేరు: విద్యార్థులు అందరూ ఇంటర్ పాస్ అయి ఏదో ఒక ఉద్యోగం లేదా ఉపాధి అవకాశాలు పొందాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం 2023 మే నెలలో జరిగిన పరీక్ష లలో ఫెయిల్ అయిన విద్యార్థులు మరియు అంతకు ముందు పరీక్షలు రాసి ఫెయిల్ అయిన విద్యార్థులు లిఅక్టోబర్ నెల 3 వలి తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించి తరగతులకు కూడా హాజరు అయ్యే అవకాశాన్ని ప్రభుత్వం మరియు ఇంటర్ విద్య మండ లి కల్పించిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల చవటగుంట ప్రిన్సిపాల్ నిర్మలాకుమారి తెలిపారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఫీజు చెల్లించి తరగతులకు హాజరు కావాలని తెలిపారు. గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు తరగతులకు హాజరయ్యే అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం కళాశాలకు వచ్చి చదువుకొని పరీక్షలు రాసుకోవచని తెలిపారు..

రూ. 72వేలు పలికిన లడ్డు వేలం

విశాలాంధ్ర- సుండుపల్లి: మండలంలోని రాయవరం గ్రామపంచాయతీ దేవాండ్ల పల్లెలో ఆదివారం నిర్వహించిన వినాయక చవితి మండపం వద్ద నిర్వహించిన లడ్డువేలంలో రామ కృష్ణ కుటుంబం 72 వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. అనంతరం వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రానికి సమీపంలోని చెన్నమశెట్టిపల్లి లో లడ్డును వెంకటరమణ 25 వేలకు దక్కించుకున్నారు. అలాగే కలశం చెంబు 8000 రూపాయలకు జగిలి లక్ష్మమ్మ దక్కించుకోగా, రూపాయి బిళ్ళను 6000 రూపాయలకు చెన్నం శెట్టి కార్తీక్ వేలం పాటలో దక్కించుకున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. అలాగే వచ్చే ఏడాది చేన్నమశెట్టి పల్లెలో విగ్రహం ఏర్పాటు కోసం చీటీల పద్ధతిని ఊరంతా కలిసి ఏర్పాటు చేయగా తోట రవీంద్ర పేరు వచ్చినట్లు ఆయన వచ్చే ఏడాది గ్రామంలో బొమ్మ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

డాక్టర్ యర్రపురెడ్డి ఏరుకులరెడ్డి గెలుపుపై హర్షం

విశాలాంధ్ర -సుండుపల్లె : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ఎమ్మెల్యేస్ కాలనీ, రిక్రియేషన్ సెంటర్ కు ఆదివారం జరిగిన ఎన్నికల్లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, రాయచోటి మొట్టమొదటి ఎమ్మెల్యే స్వర్గీయ యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి గారి మూడవ కుమారుడు డాక్టర్ ఏరుకులరెడ్డి (డాక్టర్ వైవైరెడ్డి)అధ్యక్షుడుగా 234 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందడంపై రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటన ద్వారా హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని ఎమ్మెల్యేస్ కాలనీ రిక్రియేషన్ సెంటర్ నందు 1400 మంది ఓటర్లు ఉండగా 967 ఓట్లు పోల్ కావడం, డాక్టర్ వైవైరెడ్డి అధ్యక్షుడుగా 234 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందడం జరిగిందని ఆయన తెలిపారు. అదే విధంగా ఆయన ప్యానల్ కూడా విజయం సాధించిన విషయం తెలిపారు. ఆయన అన్నమయ్య జిల్లా, సుండుపల్లె మండలం, సుండుపల్లె గ్రామ పంచా యతీ, రెడ్డివారిపల్లెకు చెందిన వ్యక్తి కావడం విశేషమని,ఈ ప్రాంతం వారు ఆయన ఎన్నిక పట్ల బంధు,మిత్రులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. డాక్టర్ వైవైరెడ్డి చాలా కాలం పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలోను మరియు ఎమ్మెల్యేస్ కాలనీ నందు ప్రభుత్వ చీఫ్ డాక్టర్ గా విశేష సేవలందించి అక్కడ వారి తలలో నాలుకలా మంచి పేరు పొందారని ఆయన తెలిపారు.డాక్టర్ వైవైరెడ్డి గారు ప్రభుత్వ డాక్టర్ ఉద్యోగం నుండి కొన్ని సంవత్సరాల క్రితం రిటైర్మెంటైనారని ఆయన తెలిపారు. ఎమ్మెల్యేస్ కాలనీ రిక్రియేషన్ సెంటర్ కు గత రెండుసార్లు కార్యదర్శిగా ఎన్నికైనారని, మూడోసారి కూడా అధ్యక్షులుగా ఎన్నిక కావడం ప్రత్యేకమని, రెండు సంవత్సరాల కాలం పాటు ఆ భాధ్యతలో ఉంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భం గా ఆయన డాక్టర్ వైవైరెడ్డికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

తూకంలో మోసం..!

- రిమోట్ ద్వారా ఆపరేట్
- ప్రమాణాలు పాటించని వ్యాపారులు
- వస్తువుల క్రయ, విక్రయాల్లో దోపిడీ
- జిల్లాలో తనిఖీలు అంతంతమాత్రమే

విశాలాంధ్ర -రాజంపేట: రెండవ కువైట్గా పిలవబడే రాజంపేటలో పండ్లు, కూరగాయలు, నిత్యావసరాలు, గృహనిర్మాణ సామగ్రి, పెట్రోల్, డిజిల్ తదితర అన్ని వస్తువుల విక్రయాల్లో భారీగా మోసాలు జరుగుతున్నాయని పట్టణ ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక వైపు కల్తీ... మరోవైపు తూకాల్లో మోసాలతో వినియోగదారులు నష్టపోతున్నారు. కొందరు వ్యాపారు లు కనీస ప్రమాణాలు పాటించలేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెట్రోల్, డీజిల్ అమ్మకాల్లో మరింత ఎక్కువగా మోసాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని పెట్రోల్ బంకుల యాజమాన్యాలు ఎలక్ట్రికల్ వేయింగ్ మిషన్లతో ట్యాంపరింగ్ చేస్తున్నాయి. లీటరు పెట్రోల్ కు 100 నుంచి 200 మిల్లి లీటర్ల వరకూ పక్కదారి పట్టిస్తున్నారు. ఏరోజుకారోజు పెట్రోల్, డీజిల్ ధరలను ప్రదర్శించాల్సి ఉన్నా ఎక్కడా.. అమలవుతున్న దాఖలాలు లేవు. ఫిర్యాదు. రావడమో.. గొడవ పడడమో జరిగితేనే ఎ అధికారులు స్పందిస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో కిరాణా కొట్టు నుంచి కూరగాయల దుకాణం వరకు తూకంలో మోసాలతో వినియోగదారులను దోచుకుంటున్నారు. ఇనుము వ్యాపారులు బరువు తూచే యంత్రాలను రిమోట్ ద్వారా ఆపరేట్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఇనుము టన్నుల రూపంలో కొనుగోలు చేసే క్రమంలో 5 శాతం వరకు తూకం తేడా ఉంటున్నట్లు ఆరోపణలున్నాయి. పది టన్నుల ఇనుము కొనుగోలు చేస్తే అర టన్ను వరకు వినియోగదారుడు కోల్పోతున్నారు.చేపలు, మాంసం, చికెన్, కూరగాయలు, పండ్లు వంటి పచ్చి సరుకు తూకాల్లోనూ పెద్దఎత్తున మోసాలు జరుగుతున్నాయి. ఒక్కొక్కసారి కిలో కొనుగోలు చేస్తే 800 గ్రాములు మాత్రమే వస్తున్నాయి. అత్యంత విలువైన బంగారం, వెండి తూకంలోనూ మోసాలు చోటుచేసుకుంటున్నాయి. బంగారం వ్యాపారులు 100 గ్రాములు, 200 గ్రాములు రాళ్లు తప్పనిసరిగా వారి వద్ద ఉంచుకుని రోజు వారీగా తూకం యంత్రాన్ని చెక్ చేసుకోవాలి. సింహభాగం వ్యాపారుల వర్ష ఇవి కచ్చితమైన తూకంతో ఉండటం లేదనే ఆరోపణలున్నాయి.

అమలు కాని నిబంధనలు: తూనికలు, కొలతల యంత్రాలతో వ్యాపారాలు చేసేవారు ఏటా తప్పనిసరిగా ఆశాఖ నుంచి ఆయా పరికరాలు సక్రమంగా ఉన్నట్లు స్టాంపింగ్ చేయించుకోవాలి. ఈ క్రమంలో యంత్రాల్లో ఏమైనా లోపాలు ఉంటే వాటిని సరిచేయించుకుని వచ్చిన తర్వాత అధికారులు ధ్రువీకరించి ముద్ర వేస్తారు. పదార్థాల సంచులపై తయారీదారుని పేరు, గడువు. బ్యాచ్ నంబరు, టోల్ నంబరు, తయారీ చిరునామా, గరిష్ట చిల్లర ధర ముద్రించాలి. ఇవి సక్రమంగా అమలుకావడం లేదు. అధికారులు సైతం సిబ్బంది కొరత పేరుతో వ్యాపార సంస్థలను పరిశీలించి బరువు తూచే యంత్రాలను తనిఖీలు చేయడం లేదు. ఇదే అదునుగా అక్రమార్కులు తూనికలు, కొలతల పరికరాలు, ఎలక్ట్రానిక్ కాటాలు తయారీదారుల వద్దకు వ్యాపారులు వెళ్లి 50 గ్రాముల నుంచి 150 గ్రాముల వరకు తక్కువ తూగేలా సాఫ్ట్వేర్ చేయించుకుంటున్నారు. బరువు తూచే యంత్రాల పరిశీలన, మరమ్మతు, తనిఖీలు చేసే లైసెన్సుదారుల ఎంపికలోనూ అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఎలక్ట్రానిక్ యంత్రాలను రిమోట్ ద్వారా నిర్వహిస్తూ తూకం అక్రమాలకు పాల్పడుతున్నారు. బియ్యం వ్యాపారులు చేస్తున్న తూకం మోసాలతో వినియోగదారులు భారీగా నష్టపోతున్నారు. 25కిలోల బస్తాకు 23,5 కిలోల నుంచి 24,760 కిలోలు మాత్రమే ఉంటున్నాయి. బస్తాలకు నింపేటప్పుడే రైస్ మిల్లుల వారితో కొందరు వ్యాపారులు ఒప్పందాలు చేసుకుంటున్నా రు. వినియోగదారుల నుంచి 25 కిలోలకు సొమ్ము తీసుకుంటున్నారు. ఒక కిలో బియ్యం తగ్గితే సగటున రూ.45 వినియోగదారుడు నష్టపోతున్నారు.

ప్రామాణిక ముద్ర ఏదీ?

నిత్యావసరాలు, ఇతర ఆహార పదార్థాలు, పండ్ల తూకాల్లో మోసాల సంగతి చెప్పనక్కర్లేదు. కిలో దగ్గర 200 గ్రాములు వరకూ తగ్గించి అమ్ముతున్నారు. కొన్ని వస్తువులను ప్రామాణిక ముద్రతో విక్రయించాల్సి ఉన్నా ఇష్టారాజ్యంగావిక్రయిస్తున్నారు. మార్కెట్లు, రైతు బజారుల్లో సైతం రాళ్లనే తూనికలకు వినియోగిస్తున్నారు. ఇక ఆహార కల్తీ నియంత్రణ అధికారుల జాడే లేకుండా పోతోంది. స్వీట్ల దుకాణాల్లో వాటిపై తయారీ తేదీ ఉండాలనే నిబంధన ఉన్నా... ఎక్కడా ముద్రిస్తున్న దాఖలాలు లేవు.

గృహనిర్మాణ సామాగ్రిలోనూ, మోసాలు:

గృహ నిర్మాణ సామగ్రి అమ్మకాల్లో కూడా మోసాలు జరుగుతున్నాయి. ఒక్కో సిమెంట్ బస్తా వద్ద కనీసం కేజీన్నర తరుగు వస్తోంది. కంపెనీ నిబంధనల సంగతి పక్కన పెడితే... కొంతమంది దళారులు బస్తాల్లోని సిమెంట్ తీసి రీ ప్యాకింగ్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇనుము కేజీల లెక్కన విక్రయించాల్సి ఉన్నా జిల్లాలో చాలామంది వ్యాపారులు విడిగా ఎక్కువ ధరకు అమ్ముతున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తూనికలు కొలతల శాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తే కొంతమేరకు మోసాలకు చెక్ పడే అవకాశముంది. ఇప్పటికైనా సంబంధం అధికారులు సత్వర చర్యలు తీసుకొని తూనికలు కొలతలు జరుగుతున్న మోసాలను అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

2024 ఎన్నికలలో ఎంపీ, ఎమ్మెల్యేను ఆదరించండి: సర్పంచ్

విశాలాంధ్ర -పీలేరు: 2024 సార్వత్రిక ఎన్నికలలో పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రా రెడ్డి యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను ఆదరించాలని పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా పీలేరులో పలు వీధులలో సుడిగాలి పర్యటన చేస్తూ తన విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా ఆదివారం నాయి బ్రాహ్మ కాలనీ,పలు వీధులలో ఆయన పర్యటించారు. అలాగే నాయి బ్రాహ్మణ కాలనీలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధిలైట్లను కూడా ఏర్పాటు చేశారు. ఆయా వీధులలో ఉండే నివాసులతో ఆయన ముఖాముఖి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా హబీబ్ బాషా వారితో మాట్లాడుతూ దేశ చరిత్రలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ నేత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి, పరిపాలన దేశంలోనే నెంబర్ వన్ గా ఆంధ్రప్రదేశ్ ఉందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి సహాయ, సహకారాలతో పీలేరు నియోజకవర్గ ప్రజల కు ఎన్నో ప్రయోజనాలను చేయూతని ఇచ్చారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే, ఎంపీని మరోమారు ఆదరించాలని ఆయన ఆ వీధి వాసులకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలోవార్డుమెంబెర్స్, మల్లికార్జునరెడ్డి, ఆబీద్, లీడర్స్, ప్రదీప్ కుమార్, నూరు అహ్మద్ ,జీలానీ,మునీర్ పాల్గొన్నారు.

సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ మహిళలు ర్యాలీ

విశాలాంధ్ర రైల్వేకోడూరు: టీడీపీ జాతీయ అధ్యక్షులు ప్రధాన ప్రతిపక్షం నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసనగా సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ ఆదివారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు ఆధ్వర్యంలో బయనపల్లి ఆలయం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేసి అనంతరం అక్కడ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టి టిడిపి ప్రధాన కార్యాలయం వరకు కొనసాగించి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు.అరాచక కీచికుడు సైకో పోవాలని సైకిల్ రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసిన జగన్ సైకో పాలనకు ఆరు నెలలే గడువు ఉందన్నారు. చంద్రబాబు అరెస్టు కు నిరసనగా చేపడుతున్న వివిధ ఆందోళన కార్యక్రమాలకు ప్రజల నుండి రోజురోజుకు స్వచ్ఛందంగా అపూర్వ స్పందన పెరుగుతోందన్నారు. వైసిపి దుష్ప్రచారాలను తిప్పికొట్టా లని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. మాచినేని విశ్వేశ్వరనాయ ుడు, కమతం నాగరాజు, పులెల రమేష్ బాబు,గుంటుమడుగు వెంకటేశ్వర రాజు, యర్రగుండ్ల నీలకంఠయ్య, జయప్రకాష్ , నాగినేని వెంకటరమణ, గజ్జల రమణారెడ్డి, ముద్దలూరు నరసింహరాజు,నాయుడోరి రమణ, కొమ్మా శివ,గడికోట సుబ్బరాయుడు, ముక్కర శంకరయ్య,పందేటి వెంకటరామరాజు, బాలు ఇందిరమ్మ,సయ్యద్ మెహతాజ్ బేగం,అనితదీప్తి, దుద్యాల జయచంద్ర, మద్దిన గిరినాయుడు,తేనేపల్లి చిన్న, సుబ్బరాఘవులు, అకేపాటి సుకుమార్ రెడ్డి, కరీముల్లా బుంగటావుల రాజశేఖర్ మిట్టవీది మధు, వలిమి కుమార్,బయనపల్లి మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.నినాదాలు మిన్నంటాయి.

27న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-గాలివీడు: మండల పరిషత్ కార్యాలయంలో సెప్టెంబర్ 26న బుధవారం ఉదయం 10 గంటలకు మండల పరిషత్ చైర్మన్ పద్మావతమ్మ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శేఖర్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల స్థాయి వివిధ శాఖల అధికారులు నివేదికలతో హజరవ్వాలని, వైస్ ఎంపిపిలు ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు ప్రజాప్రతినిధులు హాజరు కావాలన్నారు. సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న పలు సమస్యలపై చర్చించనున్నారు.

ఫలించిన పోలీసుల వ్యూహం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ పోలీసు సర్కిల్ పరిధిలోని కోడూరు, చిట్వేల్, ఓబులవారిపల్లి మండలాలలో వినాయక చవితి పండుగ సందర్భంగా పోలీసులు తీసుకున్న వ్యూహం ఫలించింది. వినాయక ఊరేగింపు సందర్భంగా గానీ, నిమజ్జనం సందర్భంగా గానీ ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ నిమజ్జన ఇంఛార్జి పర్యవేక్షణ ప్రత్యేక అధికారి సర్కిల్ ఇన్స్పెక్టర్ పసుపుల వెంకటేశ్వర్లు తమ సిబ్బంది ఎస్–2 వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ పుష్పరాజ్, బాబు రెడ్డి, మహేష్, కానిస్టేబుల్స్ అనిల్ కుమార్,రాజేంద్ర,విజయ్ కుమార్, చంద్రశేఖర్,ఆకేప్,అనిల్, వెంకటేష్,సుమన్, హోం గార్డ్స్ కు దిశ నిర్దేశం చేసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరగడానికి తమదైన శైలిలో కృషి చేశారు.సర్కిల్ పరిధిలోని పోలీసులు తిరుమల బ్రహ్మోత్సవాలకు, సిఎం పర్యటన లకు బందోబస్తు కొరకు వెళ్లారు.తక్కువ ఉన్న పోలీసు సిబ్బందితోనే సిఐ తనకున్న అనుభవంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా గాలి చంద్ర

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమయ్య జిల్లా రాయచోటిలో భావన నిర్మాణ కార్మిక సంఘం" జిల్లా జనరల్ బాడీ సమావేశం రాయచోటి పట్టణంలో ఆదివారం జరిగింది. జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లోని కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడిగా రాజంపేటకు చెందిన గాలి చంద్రాను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

శ్రీ సౌమ్యనాధ సేవా ట్రస్టుకు విరాళం

విశాలాంధ్ర-నందలూరు :: జిల్లాలో ప్రసిద్ధి గాం చిన చారిత్రాత్మక నంద లూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం వద్ద ఉన్న శ్రీ సౌమ్యనాథ సేవ ట్రస్ట్ నిత్య అన్నదానానికి ఆదివారం యెద్దల సాయిశశ్వంత్, యెద్దల శ్రావణి లు వారి తల్లిదండ్రులు యెద్దలరెడ్డి విజయశ్రీరామ్, మధుమతి ల పేరుతో శ్రీ సౌమ్య నాధ సేవ ట్రష్టు కోశాధికారి చక్రాల రామ సుబ్బన్నకు 10,116/–విరాళంగా అందజేశారు. చక్రాల రామసుబ్బన్న మాట్లాడుతూ ప్రతి శుక్ర,శని, ఆదివారాలలో అన్నదానము చేసున్నామని తెలియజేశారు. త్వరలో నిత్యాన్నదానం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో ట్రస్ట్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, ట్రస్ట్ సభ్యులు పల్లె సుబ్రహ్మణ్యం, లంకాయగారి సుబ్బరామయ్య పాల్గొన్నారు.

ఆలయాలలో చోరీలతో బెంబేలెత్తుతున్న భక్తులు

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయితీ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ఆదివారం చోరి జరిగినట్లు ఆలయ పూజారి తెలిపారు. ఉదయాన్నే ఆలయానికి వచ్చిన పూజారి సరసా రవి శర్మ ఆలయ ద్వారం తాళం పగిలిపోయి వుండి హుండీలో వున్న నగదు చోరీ అయినట్లు గుర్తించడంతో వెంటనే పోలీసులకు సమాచారం తెలిపడం జరిగింది. అనంతరం సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ అబ్దుల్ జహీర్ తెలిపారు.

11 రోజులకు చేరిన టీడీపీ నిరాహార దీక్ష

విశాలాంధ్ర -మదనపల్లి : చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా 11వ రోజు మదనపల్లిలోని అన్నమయ్య సర్కిల్లో మాజీ శాసనసభ్యులు రమేష్ అధ్యక్షతన నిరాహార దీక్ష చేయడం జరిగింది ఈ దీక్షలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ మాట్లాడుతూ నిన్నటికి ఘనత వహించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 16 నెలలు జైలులో ఉన్న అతనికి కోర్టు బెయిలు ఇచ్చి పది సంవత్సరాల పూర్తయింది ఈ పది సంవత్సరాల కాలంలో అతను కోర్టులకు పోకుండా వాయిదాలు వేసుకుంటూ కాలం వెల్లదీస్తున్నాడు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నా డు. ఏసీబీ కోర్టు జడ్జిగా ఉన్న హిమబిందు సాక్షాత్తు వైఎస్ఆర్సిపి రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణ మేనకోడలు ఆమె ఇచ్చిన జడ్జిమెంట్ మీద మేము తప్పు పట్టలేము అది వారి వ్యక్తిగత డిస్క్రిప్ష న్. జడ్జి కాకముందు ఆమె జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో ఫోటోలు దిగిన విషయం గుర్తు చేస్తున్నాం. అదేవిధంగా హైకోర్టులో తీర్పు వెలువరించిన శ్రీనివాసరెడ్డి సాక్షాత్తు జగన్మోహన్ రెడ్డి తరఫున చంద్రబాబు మీద కేసులు వేసినటువంటి వ్యక్తి ఆయన ముందే చెప్పాడు నేను కేసులు వాదించాలని అవసరమైతే మార్చుకోవాలని చెప్పాడు వ్యవస్థల మీద నమ్మకంతో చంద్రబాబు నాయుడు ధైర్యంగా అతని వద్దనే కేసు చేశాడు బాబాయ్ హత్య కేసులో దోషిగా ఉన్న అవినాష్ రెడ్డి నీ అరెస్టు చేయడానికి సిబిఐ అధికారులు వచ్చినప్పుడు కర్నూలులో జరిగిన డ్రామాలు కనీసం హాస్పిటల్ గేటు కూడా తాకలేదు పరిస్థితిలో సీబీఐ అధికారులు వెనుతిరిగారు కోడి కత్తి శీను కేసులో బెయిల్ ఇవ్వకుండా కోర్టుకు హాజరు కాకుండా జగన్మోహన్ రెడ్డి అడ్డుకుంటున్నాడు ఈ విధంగా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నాడు కోర్టుల్లో వచ్చే తీర్పు ఏమొస్తుందో అని ముందుగానే వైసీపీ సోషల్ మీడియాలో చెప్పగలుగుతున్నారంటే న్యాయవ్యవస్థ మీద సామాన్య ప్రజలకి నమ్మకం సన్నగిల్లుతుంది ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారు వచ్చే ఎన్నికల లో తగిన గుణపాఠం చెబుతారు అని చెప్పారు ఈ కార్యక్రమంలో తులసీదర్ నాయుడు వైస్ చైర్మన్ భవాని ప్రసాద్ ఎస్ ఎల్ వి రఘు సుధాకర్ చల్లా నరసింహులు రఫీ చలపతి నాయుడు చంద్ర పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ. 2లక్షలు పలికిన వినాయక లడ్డు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పట్టణ పరిధిలోని శ్రీ వెన్ నెస్ట్ విల్లాస్ లో వినాయక పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డు రూ 202000 పలికింది. 7 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో స్థానికులు పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది ఆనవాయితీగా వినాయకుని నిమజ్జనం ముందు రోజు లడ్డు వేలం పాట నిర్వహిస్తారు. ఈ క్రమంలో ఆదివారం ఉత్సవ కమిటీ సభ్యులు అధ్వర్యంలో నిర్వహించిన ఐదు కేజీల లడ్డు వేలం రూ 202000 పలికింది. శ్రీ వెన్ నెస్ట్ విల్లాస్ లో నివాసముంటున్న కొండూరు మనోహర్ రాజు, మేఘ శ్యామ లు లడ్డును దక్కించుకోవడం జరిగింది. వినాయకుని ఆశీస్సులతో లడ్డును వేలం పాటలో దక్కించుకున్నామని, ఇది తమ అదృష్టంగా భావిస్తున్నట్లు లడ్డును దక్కించుకున్న వారు తెలిపారు.

నల్లగంగమ్మ సన్నిధిలో ప్రముఖ యూరాలజిస్ట్

విశాలాంధ్ర-రాయచోటి: సంబేపల్లె శ్రీ దేవర రాయి నల్లగంగమ్మ సన్నిధిలో నెల్లూరు కు చెందిన ప్రముఖ మూత్ర వ్యవస్థ వ్యాధుల నిపుణుడు (యూరాలజిస్ట్)డా సందీప్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లూరు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్ న్యాయమూర్తి జింకా రెడ్డిశేఖర్ తో కలిసి డా సందీప్ కుమార్ ఆలయానికి విచ్చేసారు.వారికి ఆలయ పూజారు లు తీర్థ ప్రసాదాలు అందచేసి దుస్సాలువలతో సత్కరించారు.

పూనా ఒడంబడిక మోసానికి 91ఏళ్ళు

విశాలాంధ్ర-పీలేరు:- స్థానిక పీలేరు మండల మాలమహానాడు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ మాట్లాడుతూ పూన ఒడంబడిక మోసానికి 91 ఏళ్ళు అని ఆవేదన వ్యక్తంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆమరణ నిరాహారదీక్షతో అంబేద్కర్ తదితరులకు ఇష్టంలేకున్నా సరిగ్గా 88 ఏళ్ల క్రితం పూనా ఒప్పందం జరిగింది దాని ఫలితంగానే నేటికీ దళితులకు నిజమైన రాజకీయ అధికార భాగస్వామ్యం అందలేదని రాజకీయ రిజర్వేషన్లు పాక్షిక ప్రయోజనాన్నే అందించాయి సవర్ణ హిందువులు లేదా దళితేతరులు తమకు అనుకూలమైన దళితులే ఎన్నికయ్యేలా చేస్తున్నారు అవీ లేకుండా చేయాలని జరిగిన కుట్రలను అంబేద్కర్ ప్రతిఘటించడం వల్లనే ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు దక్కాయి లేకుంటే ఆ అవకాశమూ దక్కేది కాదని అన్నారు. శతాబ్దాలుగా అణచివేతకు, తరతరాలుగా వెలివేతకు గురవుతున్న వర్గాలకు విముక్తిని కలిగించడంలో రాజకీయాధికారం కీలకపాత్ర వహిస్తుందని రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ భావించారు. రాజ్యాంగపరంగా అది అక్షరాలా అమలు జరిగేలా చూసేందుకు అహరహం తపించారు. పునా ఒడంబడిక ద్వారా దళితుల రాజకీయ స్వాతంత్ర్యానికి జరగరాని నష్టం జరిగిపోయింది. దళిత ప్రజాప్రతినిధులు నిజమైన రాజకీయ నిర్దేతలుగా దళితుల పక్షాన నిల్వడానికి అడ్డుపడుతున్న అంశాలని తెలుసుకొవాలని రాజకీయ రిజర్వేషన్ల వల్ల కలిగే ప్రయోజనాలు పరిమితమైనవే అయినా అవి అంబెద్కర్ తన జీవిత సర్వస్వాన్ని త్యాగం చేసి సాధించినవి ఆ హక్కును అనుభవిస్తున్న దళిత ప్రజాప్రతినిధులు రాజకీయవేత్తలు ఈ రోజుకైనా ఆత్మవాలోకనం చేసుకోక తప్పదన్నారు.